


దినపత్రిక సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 14 అక్టోబరు 2025 | పేజీలు 8


# డిసిసి అధ్యక్షుని ఎంపిక ప్రతిష్టాత్మకం




- పలువురి నేతల ముమ్మర ప్రయత్నం
- బిసిలకు ఇవ్వాలి అంటున్న జడ్చర్ల ఎమ్మెల్యే
- తెరపైకి యువ పారిశ్రామికవేత్త మన్నె జీవన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో సూర్య :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎంపిక అధిష్ఠానానికి సవాల్‌గా మారింది. ఎఐసిసి, పిసిసి తరపున కాంగ్రెస్ పరిశీలకులు మహబూబ్ నగర్‌కు వచ్చి నాయకుల కార్యకర్తల అభిప్రాయ సేకరణలో నిమగ్నమైయ్యారు. ఈ పదవి కోసం పలువురు నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. జడ్చర్ల, మహబూబ్‌నగర్, దేవరకద్ర ఉండరాదు అని, ఒకవేళ ఉన్నాతాము మాత్రం అధిష్ఠానికి ఆరుగురు పేర్లే సూచిస్తాము అనిడిసిసి అధ్యక్షుడు జి.మధుసుధన్ రెడ్డి అన్నారు.

      

నియోజకవర్గాలను కలిపి డిసిసి అధ్యక్షున్ని ఎన్నుకోవాల్సి ఉంది. అయితే అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్చర్ల ఎమ్మెల్యే అనురూద్ రెడ్డి డిసిసి అధ్యక్షుని ఎంపికపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సారి బిసిలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షస్థానం అప్పగించాలనిపిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్, దేవరకద్ర ఎమ్మెల్యేలు మాత్రం ఈ విషయంలో ఏమాత్రం నోరు విప్పలేదు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ డిసిసి అధ్యక్ష పదవి కోసం డజన్ మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఆరుగురు కంటే ఎక్కువ ఆశావహులు

**తెరపైకి మన్నె జీవన్‌రెడ్డి..** యువ పారిశ్రామికవేత్త బిఆర్‌యస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో వచ్చి కొనసాగుతున్న సీనియర్ నాయకుడు మన్నె జీవన్‌రెడ్డి ఈసారి డిసిసి అధ్యక్ష పదవి కోసం నానా ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ జిల్లా ఎమ్మెల్యేల సహకారంతో డిసిసి పదవి దక్కించుకోవడం కోసం జీవన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జిల్లా మంత్రులతో ఎమ్మెల్యేలతో మిగతా 2లో

మదనపురం - కొత్తకోట రహదారిపై బ్రిడ్జి నిర్మాణాన్ని

# రెండు నెలల్లో పూర్తి చేస్తాం

- మదనాపురం ఊక చెట్టు వాగు నిర్మాణానికి 6 కోట్లతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే జియంఆర్



**మదనాపురం సూర్య:** మదనపురం మండలంలోని ఊక చెట్టు పై ఉన్న (కొత్తకోట – ఆత్మకూర్) ప్రధానరహదారి పై అసంపూర్ణంగా మిగిలిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులకు మరియు అప్రోచ్ వర్కుల పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యేమధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గతబిఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి బ్రిడ్జ్ నిర్మాణాన్ని పూర్తి చేయలేదని గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. గత ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టర్ కు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోయాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వం ద్వారా బిల్లులు ఇప్పించి, బ్రిడ్జి పనులను చేయించామని, అనంతరం ఆర్అండ్‌బి శాఖ మంత్రి వర్యులను కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులకు మరియు అప్రోచ్ వర్కుల పనులకు ఆరు కోట్ల నిధులను మంజూరు చేయించి నేడు పనులను పున ప్రారంభించామని, రెండు నెలల్లో బ్రిడ్జినిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భారీగా అక్రమ ఇసుక రవాణా పట్టించుకోని అధికారులు

## - అధికారుల తీరుపై రైతులు, ప్రజల మండిపాటు

 

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో చీకటి అయితే చాలు, యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతున్నది అక్రమ ఇసుక రవాణాపై అధికారులకు రైతులు సమాచార మిచ్చినా పట్టించుకోవడం లేదని, స్వయంగా వాహనాలను పట్టించినా ఫలితం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. చీకటి పడిందంటే పెర పళ్ళ శాసన్‌పల్లి, వాగులలో జేసీబీలు, ట్రాక్టర్లతో ఇసుక మాఫియా హల్‌చల్ చేస్తు రాత్రికి రాత్రే వాగులను గుల్ల చేస్తున్నారు ఒక్కోట్రిఫ్‌కు 5 వేల నుండి 6 వెలకు అమ్ముకుంటున్నారు ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యల వాహనాలతో ఇసుకను వివిధ గ్రామాలకు, అక్రమార్కులు అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు పేదలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కూడా సరిపడా ఇసుకను అందించడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంతో పాటు, మద్దూరు దామారగిద్ద, తదితర మండలాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుక రావణ పై కఠిన చర్యలు తీసుకోవాలని అయ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# 2025 - 26 ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చెయ్యాలి

## - అదనపు కలెక్టర్ కిమ్యు నాయక్



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ ఆదేశించారు. సోమవారం ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంసిద్ధత పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాధ్, డిఎం జగన్, డి ఆర్ డి ఓ పీడీ ఉమాదేవి తో కలిసి వీసీ కి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం వరి ధాన్యం గ్రేడ్-%ఖ% రకానికి రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తోందని, సన్న రకం వరికి రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. కాబట్టి, సకాలంలో వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పీపీసీ లకు ధాన్యం తెచ్చిన తర్వాత ఆలస్యం కాకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ళ పర్యవేక్షణకు సూపెర్వైజరి కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గన్నీ బ్యాగులు, ధాన్యం క్లీన్ చేసే యంత్రాలు, బరువు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే డిజిటల్ కాలిపర్స్, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదనంగా సామాగ్రి ఏదేనా అవసరం ఉంటే ఇండెంట్ పంపాలన్నారు, ఇదివరకే పంపి ఉంటే తగుచర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా, ఈసీజన్ బ్యాంకు గ్యారంటీలు సమర్పించిన మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సీఎంఆర్ ధాన్యాన్ని వేగంగా సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
14 అక్టోబరు 2025

## డిసిసి అధ్యక్షుని ఎంపిక ప్రతిష్ఠాత్మకం

(మొదటిపేజీ తరువాయి)

ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులతో సత్సంబధాలు కలిగిన జీవన్‌రెడ్డి బిఆర్‌యస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో ఆయన కాంగ్రెస్ నుండి ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయాడు. ఆ తరువాత కాంగ్రెస్ నాయకులకు టచ్‌లో ఉన్నారు. ఈ సారి తాను డిసిసి అధ్యక్షుని అయితే జిల్లాలో కాంగ్రెస్ ప్రతిష్ఠతకు కృషి చేస్తాను అని వాగ్దానం చేశారు. మన్నె జీవన్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సంజీవ్ ముదిరాజ్, జి.యంఆర్, యస్. వినోద్ కుమార్, రాధ అమర్, రాఘువేందర్ రాజు, భీమకవి వసంత, సిరాజ్ ఖాద్రి, రబ్బాని, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఇందులో చాలా మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్టానం దృష్టి పెట్టింది.డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ పేరిట ఏఐసీసీ 22 మంది సీనియర్ నేతలను పరిశీలకులుగా తెలంగాణకు పంపించింది. వీరు జిల్లాల పర్యటన మొదలుపెట్టారు. ప్రతి జిల్లా నుంచి ఐదు నుంచి ఆరుగురు పేర్లు అక్టోబరు 18 నాటికి దరఖాస్తులు తీసుకొని 20 తేదీలోగా హై కమాండ్‌కు పరిశీలకుల బృందం పంపిస్తుంది. దీంతో మహబూబ్నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో సందడి ఏర్పడింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం దగ్గర పడుతున్నా మార్కెట్ కమిటీల పదవులు మినహా నామినేటెడ్ నజరానాలు, పార్టీ పదవులు లేకపోగా స్థానిక సంస్థల పదవులు కూడా లేక కాంగ్రెస్ శ్రేణులు డీలా పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నింపే విధంగా పార్టీ సంస్థాగతంగా కమిటీల నియామకం అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. అయితే జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలు డీసీసీ నియామకాలు సమన్వయం చేయడం సవాల్‌గానే ఉంటుందని చర్చ జరుగుతోంది. జూలై మాసంలో గ్రామ, పట్టణ కమిటీలను ఏర్పాటు చేసే దిశగా కసరత్తు ప్రారంభించిన స్థానిక సంస్థఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయింది తాజాగా జిల్లా కార్యవర్గాల భర్తీకి అధిష్ఠానం కసరత్తు ప్రారంభించడంతో పార్టీలోని సీనియర్ నాయకులు పదవులు వరిస్తాయనే ఆశలు పెంచుకున్నారు.

## పాఠశాల ఫర్నిచర్ కై టెండర్లకు ఆహ్వానం

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్నట్లు వాటి నిర్వహణకు అవసరమయ్యే ఇండోర్ ఫర్నిచర్,మరియు అవుట్ డోర్ ఫర్నిచర్ .ఇండోర్ ప్లే మెటీరియల్ విలువ రూ:ఒకలక్ష యాభై వేల విలువచేసే సామాగ్రి సరఫరాకు టెండర్ దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు కైడిఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. టెండర్ దరఖాస్తు ధర రూ: ఐదు వేలు చెల్లించాల్సి ఉంటుంది.పూర్తి వివరాలకు వెబ్ సైట్ http://palamurubadi.in/ లో సంప్రదించవచ్చు.

## కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చెయ్యాలి

(మొదటిపేజీ తరువాయి)

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ నెలాఖరుకు దాదాపు అన్ని పీపీసీ లకు పూర్తి స్థాయిలో ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఆలోపు అన్ని సిద్ధం చేయాలన్నారు. పీపీసీలలో కావాల్సిన అన్ని సామాగ్రి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గన్నీ బ్యాగులు, ధాన్యం క్లీన్ చేసే యంత్రాలు, బరువు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే డిజిటల్ కాలిపర్స్ సహా అన్ని రకాల సామాగ్రి అన్ని పీపీసీ లలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పీపీసీలలో రైతుల ధాన్యం తడవకుండా కావాల్సినన్ని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సన్న దొడ్డు రకం ధాన్యానికి ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చేయాలన్నారు. పీపీసీ ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాటు చేయాలన్నారు.సమావేశంలో డీసీఓ రాణి, డీటీఓ మానస, డి ఏ ఓ ఆంజనేయులు గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక మరణంపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

### - జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసిన ప్రజాసంఘాలు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలో ప్రేమ పేరుతో మోసపోయిన భద్రాచలం (కొత్తగూడెం) పాల్వంచ గ్రామానికి చెందిన దళిత ప్రియాంక మరణంపైన అనేక అనుమానాలు ఉన్నాయని వాటిపైన నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపినిందితులును వెంటనే రిమాండ్ కు తరలించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీ నేతలు వినతిపత్రం అందజేశారు. ప్రియాంక హత్యకు కారణమైన నిందితులను వెంటనే రిమాండ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

### - గాదరి చంద్రశేఖర్



**పెద్ద కొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామం లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ కాంగ్రెస్ నాయకుడు గాదరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇళ్ల స్థలాల్లో ముగ్గు పోసి, పునాది రాయి వేసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా గాదరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. పేద కుటుంబాల గృహ కలలను సాకారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. “రేవంత్ రెడ్డి గారు పేదల పెద్దన్న. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సామాజిక న్యాయం, సంక్షేమ దిశగా ముందుకు సాగుతోంది” అని గాదరి చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రహదారుల అభివృద్ధి వంటి రంగాల్లో గ్రామ స్థాయికి అభివృద్ధి చేర్చడం మంత్రి ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గాదరి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన ఎంపీడీవో గా కృష్ణ మోహన్



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ధరూర్ నూతన ఎంపీడీవో గా కృష్ణమోహన్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కృష్ణమోహన్ ఇక్కడే ఎంపీఓ గా పనిచేసి బదిలీపై కేటీ దొడ్డి మండలానికి ఎంపీఓగా బాధ్యతలు నిర్వహి



స్తున్న కృష్ణ మోహన్ మళ్లీ ధరూర్ ఎంపీ డీవోగా బాధ్యతలు స్వీకరించాడు. ధరూరు మండల ఎంపీడీవోగా ఉన్న పిమంజుల మహబూబ్నగర్ జిల్లాకు బదిలీ కావడం జరిగింది. బదిలీపై వెళ్ళిన మంజులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమోహన్‌కు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ శామ్యూల్ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు, గురునాయక్, ఎండి మస్తాన్ రామకృష్ణ, తిరుపతి రెడ్డి జగన్నాథ రావు, రమేష్ మండల పంచాయతీ ఆపరేటర్ తన్వీర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ నాయకులు ఇచ్చిన వినతిపత్రం పై స్పందించిన అధికారులు



**అలంపూర్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పైపాడులో కౌన్సిల్ సభ్యులు బోయ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాల్మీకి గుడి ప్రక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తొలగించాలని పలు మార్లు విద్యుత్ అధికారి ఏఈ కి వడ్డేపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు బోయ రామకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ డిమాండ్ చేయడం జరిగింది. వడ్డేపల్లి మున్సిపాలిటీ విద్యుత్ అధికారి ఏఈ స్పందించి సోమవారం కాలనీ మధ్య ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ని తొలగించడం జరిగింది. వారికి వారి సిబ్బందికి భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## మైనర్ బాలికపై అత్యాచారం : కేసు నమోదు

### భూత్పూర్ సిఐ రామకృష్ణ

**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మండలపరిధిలోని ఓ గ్రామంలో మైనర్‌బాలికను ప్రేమపేరుతో అపహరించి, అత్యాచారం చేసినందున బాలిక తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చందర్ నాయక్ వయసు 22 సంవత్సరాలు,బోజతాండ మట్టంపల్లి మండలం సూర్యాపేట జిల్లా నివాసిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అమ్మాయిని రెస్క్యూ చేసి సఖి సెంటర్‌కు తరలించడం జరిగింది మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుని రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగిందని భూత్పూర్ సిఐ రామకృష్ణ ఎస్సై ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**కోస్గి సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. సోమవారం కోస్గి శివాజీ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో మోడీకి పాలాభిషేకం నిర్వహించారు.ఈసందర్భంగా రాష్ట్ర కార్యావర్గ సభ్యులు నాగులపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి దన్ దాన్య యోజన స్కీమ్ లో నారాయణపేట జిల్లాను ఎంపిక చేసి రైతులకు 36 రకాల పథకాలను సబ్సిడీతో అందించి 1440 కోట్ల రూపాయలు ఆరు సంవత్సరాల గాను జిల్లాలో ఉండే రైతులకు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. జిల్లాలో ఉండే రైతులు పాడి పశువులకు పప్పు ధాన్యాలకు పండ్ల తోటలు కాకుండా అనేక రకాల వ్యవసాయ పరికరాలు సబ్సిడీతోటి ఆరు సంవత్సరాల గాను రైతులు ఉపయోగించుకునే విధంగా దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ప్రకటించినట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లోని వెనుకబడిన నారాయణపేట జిల్లాను చేర్చినందుకు రైతుల తరపున ప్రధాని నరేంద్ర మోడీకి పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వర్ కోటకొండ రాము,మండల పార్టీ మాజీ అధ్యక్షులు సిబి వెంకటేష్,బీడీల శ్రీకాంత్, దామోదర్ రెడ్డి, గంగిరెడ్డి, శ్రీనివాస్, రాఘువేందర్,సంగప్ప తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు మహిళశిశు సంక్షేమశాఖ ఆధ్యర్యంలో అంతర్జాతీయ బాలికాదినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి డి సునంద గారు హాజరై మాట్లాడుతూ బాలికలకు అంతర్జాతీయ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు మరియు బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు (విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం)పై, వివక్షతపై అవగాహన పెంచడం మరియు అమ్మాయిలు మరియు అబ్బాయిలు ఇద్దరికీ విద్యను అందించడం చాలా ముఖ్యం. బాల్య వివాహాల వంటి ఆచారాలను అరికట్టడమే కాకుండా సమాజాభివృద్ధికి మార్గం సుగమం చేయడమే బాలికల దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లక్ష్మి మాట్లాడుతూ ముందుగా బాలికలం దారికి అంతర్జాతీయ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు మరియు చిన్న వయసులోనే పెళ్లిలు చేయడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు, అమ్మాయిలకు 18 సంవత్సరాలు పూర్తిగా నిండిన తర్వాతనే వివాహం చేసుకోవాలని అన్నారు, అయితే ఇలా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. మరియు రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కోసం ఈ బాల రక్ష భవన్ ఏర్పాటు చేశారని, బాల రక్ష భవన్ అందిచే సేవలు గురించి వివరించారు. వివిధ ఆట పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతు లు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ హేమలత, డిసిపిఒ నరసింహ, జిసిడిఓ హంపయ్య, ఎంఈఓ సురేష్, కేజీబీవీ ఎస్ఓ విజయ లక్ష్మి, ఏఎస్ఐ ఈశ్వరయ్య, ఐసీపీఎస్ సిబ్బంది సురేష్, ప్రకాష్, శివ, పద్మ, ఉమెన్ హబ్ సిబ్బంది, చిల్డ్ లైన్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఉండవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓవర్ లోడింగ్‌తో కూలీలను తీసుకువెళ్తున్న ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో.. ఓవర్ లోడింగ్ తో కూలీలను తీసుకు వెళ్తున్న ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆటోలు స్వాధీనం చేసుకుని ఫైన్ వేసినట్లు ఉండవెల్లి ఎస్ఐ తెలిపారు. అధిక ప్యాసింజర్స్ లేదా కూలీలతో ప్రయాణం అనేది జీవితాలకు ప్రమాదకరమైన విషయాన్ని అట్టి కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సదరు వాహన డ్రైవర్లకు కూడా కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఉండవెల్లి ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## ఉద్యోగమేళా నిర్వహణ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల (అటానమస్)లో సోమవారం ఉద్యోగ మేళ నిర్వహించారు. ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), మహబూబ్నగర్‌లో టియస్‌కెసి వారి ఆధ్వర్యంలో గ్రాడ్ గురు ఎడ్యుటెక్ వారి సహకారంతో జాబ్ మేళాను నిర్వహించినట్లు కళాశాలను వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ తెలిపారు. జాబ్ మేళాలో భాగంగా 120 మంది అభ్యర్థులు హాజరు కాగా, 36 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జోహాన్, ఐకేసి కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రీదేవి, టీఎస్‌కేసి కోఆర్డినేటర్ డాక్టర్ హరి బాబు, గ్రాడ్ గురు ఎడ్యుటెక్ సంస్థ సిబిఓ సందీప్, హెచ్ ఆర్ మేనేజర్ సాయి లక్ష్మి, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ నితిన్ మరియు అడ్వైజర్ కార్తీక్ పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జిల్లెల్ల జగత్ రెడ్డి దరఖాస్తు



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ప్రస్తుత నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ జిల్లెల్ల జగత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేశారు.జగత్ రెడ్డి పార్టీ బలోపేతం, కార్యకర్తల ఏకీకరణలో విశేష పాత్ర పోషించారని, ఆయన నాయకత్వ నైపుణ్యం, సీనియార్టీ దృష్ట్యా ఈ పదవికి అర్హుడని స్థానిక కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ మేరకు ఏఐసీసీ ఎన్నికల ఇన్‌చార్జి, పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి. నారాయణస్వామి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, పార్టీ పరిశీలకురాలు సంధ్యా రెడ్డికి అప్లికేషన్ సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్ది తిరుపతయ్య గౌడ్, శేఖర్‌గౌడ్, పాతుకుల రామచంద్రయ్య, గోవింద్ సింగ్, మేకల రామచంద్రయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలి
### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన నేతువానిపల్లి గ్రామస్తులు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతువానిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని నేతువానిపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ బియం.సంతోష్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు 100 మంది విద్యార్థులకు ఒకే ఒక్క ఉపాధ్యాయురాలు ఉండడం ద్వారా విద్యా బోధన కుంటుపడిందని, కేవలం విద్యార్థులు తరగతి గదులకే పరిమితం అవుతున్నారని, విద్యార్థుల నిష్పత్తి ప్రకారం వెంటనే ముగ్గురు ఉపాధ్యాయులను పాఠశాలకు నియమించాలని తెలిపారు.పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు పొలం బాట పడుతున్నారని ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే ఉపాధ్యాయులను నియమించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గ్రామస్తులు మాజీ సర్పంచ్ నేతన్న, తిమ్మప్ప, వీరన్న, బి.తిమ్మప్ప, సుధాకర్, సవారన్న, తిరుమలేష్ పాల్గొన్నారు.

## టీటీడీ లడ్డు ప్రసాదానికి పూజలు



**మల్దకల్ సూర్యన్యూస్:** మల్దకల్ శ్రీ శేషదాసుల సన్నిధానంలో ఈనెల 8 నుండి 14 వరకు జరుగుతున్న భాగవత సప్తాహ కార్యక్రమంలో పరమాల సురేంద్ర చారి కుటుంబ సభ్యులు వినతి మేరకు టీటీడీ నుండి స్వామివారి లడ్డు ప్రసాదం ను టీటీడీ అర్చకులు అక్షయ చారి మల్దకల్ తీసుకొని రాగా వారికి మేళా తాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 14న ముగింపు కార్యక్రమం అనంతరం భక్తులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచూరు బజ్జి జయ తీర్థ చారి శేషదాసవంశీయులు దీరేంద్ర దాస్ పట్వారిఅరవిందరావు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక మరణాలను నియంత్రించేందుకే సీపీఆర్

- ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి
- సీపీఆర్ అవగాహనతో అనేక ప్రాణాలు కాపాడవచ్చు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్









**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** ఆకస్మిక మరణాలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ సీపీఆర్ నిర్వహించే విధానాలను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) పై అవగాహన కల్పించేందుకు సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ జిల్లా అధికారులకు సీపీఆర్ ప్రక్రియను వివరంగా చూపించారు. డీఎంహెచ్వో డాక్టర్ రవికుమార్ జిల్లా అధికారులతో సీపీఆర్ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేలాది మంది గుండెపోటుతో ఆకస్మికంగా మరణిస్తున్నారని, ఈ మరణాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ సీపీఆర్ ప్రక్రియ నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సీపీఆర్‌లో ఛాతి దగ్గర నొక్కడం, రెస్క్యూ శ్వాసలు ఇవ్వడం ద్వారా శరీరమంతా ఆక్సిజన్ కలిగిన రక్తప్రసారం జరిగి గుండె సాధారణ స్థితికి వస్తుందని, దీంతో ప్రాణాపాయం నుంచి 50 శాతం వరకు రోగులు బతికే అవకాశం ఉంటుందని వివరించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీపీఆర్ పై అవగాహన శిబిరాలు నిర్వహించాలని, అలాగే స్కూల్స్, కాలేజీలు, అంగన్వాడీ కార్యకర్తలకు కూడా సీపీఆర్ శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటిలో కనీసం ఒకరు అయినా సీపీఆర్ నేర్చుకుంటే, ఎవరైనా గుండెపోటుతో కుప్పకూలినప్పుడు వెంటనే ప్రథమ చికిత్స ఇవ్వగలరు. ఇది ఒక ప్రాణాన్ని కాపాడడమే కాకుండా, ఒక కుటుంబాన్ని కాపాడినట్లే అవుతుంది, కలెక్టర్ తెలిపినారు. సీపీఆర్ పై ప్రజల్లో అవగాహన పెరిగితే గుండెపోటుతో కుప్పకూలిన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించగలమని, వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారమిచ్చి, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తే అనేక ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధుల విడుదలకు కలెక్టరేట్ ముట్టడి - ఎంఎస్ఎఫ్

### - ఎంఎస్ఎఫ్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కమలాకర్ మాదిగ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** బెస్ట్అవైలబుల్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదలచేయాలని ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కలక్టరేట్ కార్యాలయ ముట్టడి చేశారు. కమలాకర్ మాదిగ మాట్లాడుతూ ఇది పేదవిద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం, ఇది సామాజిక న్యాయాన్ని అవమానించే చర్య అన్నారు. ప్రభుత్వం నిద్రలేచే సమయం వచ్చింది నిరుపేద విద్యార్థుల కోసం నిధులు విడుదల చేయండి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీం ఎక్కడ? మూడు ఏళ్లుగా నిధులు ఎందుకు నిలిపేశారని అన్నారు.గత 3,, సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద వసతితో కూడిన నాణ్యమైన చదువును అందిస్తుంది. కానీ సర్కారు గత మూడేళ్లుగా పాఠశాలలు నడిపించే యాజమాన్యాలకు నిధులు కేటాయించకపోవడం వల్ల ఆర్థిక భారం వల్ల వారు విద్యార్థులను పాఠశాలలకు అనుమతించడం లేదు అన్నారు.దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయాలని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తిచేస్తు, లేనిపక్షంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాటు ఎమ్మెల్యే క్యాంప్ఆఫీస్ ముట్టడి, రాస్తారోకో చేస్తామని తెలియజేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలెక్టర్ విజయేందిరా బోయికు వినతి పత్రం ఇచ్చారు. వారు సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం ఈ అంశం గురించి చర్చిస్తుంది వారం రోజుల్లోపు నిధులు విడుదల చేసేవిధంగా చర్యలు చేపడుతామని తెలిపారు. అప్పటివరకు విద్యార్థులను తరగతులు నడిపించే విధంగాస్కూల్ యాజమాన్యాలకు ఆదేశాలిస్తామని, స్కూలు యాజమాన్యాలని పిలిపించుకొని వారితో చర్చించాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని సునీతకు తెలియజేశారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, నాగేందర్ మాదిగ, జిల్లా కార్యదర్శి, జిల్లా నాయకులు రాజశేఖర్ మాదిగ, అర్జున్, నరసింహ పాల్గొన్నారు.

# తల్లి పోషణను పట్టించుకోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు

- కొడుకుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తల్లి





**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** చదువు రాని వాళ్ళు తల్లిదండ్రుల ఆస్తి తీసుకుని తల్లిదండ్రలను పట్టించుకోవట్లేదు అంటేనే కొన్ని సంఘటనలు మనసును ఎక్కడో తాకుతుంది. అలాంటిది ప్రభుత్వ ఉపాధ్యాయుడైన కొడుకు ఓ ప్రభుత్వ ఉద్యోగి ఒప్పొందం ప్రకారం తన తల్లి పోషణకు అవసరమయ్యే నెలవారి ఖర్చులు ఇవ్వకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. తల్లిని పట్టించుకోవట్లేదని జిల్లా కలెక్టర్ కు తల్లి ఫిర్యాదు చేసిన సంఘటన జిల్లాలో సంచలనంగా మారింది. పూర్తి వివరాలోకి వెళ్లితే... గద్వాల పట్టణం వీవర్స్ కాలనీకి చెందిన శంకరమ్మకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా ఇద్దరు కుమారులు ప్రభుత్వ ఉద్యోగస్తులుగా మంచి స్థానంలో ఉన్నారు.అనారోగ్య కారణాల వల్ల సంపాదించిన ఆస్తి, మరియు వారసత్వంగా వచ్చిన ఆస్తులను ఇద్దరు కుమారులకు, కూతురి పేరిట సమాన భాగాలుగా ఆస్తి పంపకాలు చేశారు. పెద్దల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం అనారోగ్య సమస్యలకు అయ్యే చికిత్సల ఖర్చుల నిమిత్తం మరియు ఖర్చుల నిమిత్తం ఇద్దరు కుమారులు ఒక్కొక్కరు నెలకు రూ. 10 వేలు మరియు కుమార్తె 2 వేలు ఇచ్చే విధంగా పెద్దల సమక్షంలో అగ్రిమెంట్ రాసుకున్నారు. చిన్న కొడుకు, కూతురు నెల నెల డబ్బులు వేస్తున్నారు. కానీ పెద్ద కొడుకు నెల నెల శంకరమ్మ ఖర్చుల కోసం డబ్బులు వేయాల్సి ఉండగా ఏమి చేసుకుంటావో చేసుకపో, మళ్ళీ మళ్ళీ అడుగితే మిమ్మల్ని నాశనం చేస్తామని శంకరమ్మ పెద్ద కొడుకు, కోడలు బెదిరింపులకు గురిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ సంతోష్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. తన వద్ద ఉన్న బంగారు ఇవ్వాలని టీచర్ అయిన పెద్ద కోడలు మానసికంగా హింసిస్తుందని ఫిర్యాదు చేసింది. గౌరవప్రదమైన టీచర్ వృత్తిలో ఉంటూ వృద్యాపంలో ఉన్న నన్ను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్న నా పెద్ద కుమారుడు, పెద్ద కోడలుపై తగిన చర్యలు తీసుకుని, అలాగే ఒప్పందం ప్రకారం నెల నెల ఇస్తామన్న రూ. 10 వేలు వారి జీతం నుండి నేరుగా నాకు వచ్చేవిదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితురాలు శంకరమ్మ ఫిర్యాదులో పేర్కొంది.



సూర్య
www.suryaa.com
మంగళవారం
14 అక్టోబరు 2025

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థికి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన దళిత కుటుంబం కు చెందిన కోటకొండ బాలకొండ అరుణమ్మల కుమారుడు కే. కిషోర్ కుమార్ మెడికల్ విభాగం లో నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంగం కెవిపిఎస్ ఆధ్వర్యంలో కిషోర్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకట్ రాములు మాట్లాడుతూ.దళిత విద్యార్థి కి ప్రభుత్వమెడికల్ కాలేజీ లో ఎంబిబిఎస్ సీట్ రావడం హార్షించదగినదనని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి పెరిగి మెడికల్లో సీట్ తెచ్చుకోవడం గ్రామానికే పేరు తీసుకొచ్చాడని కొనియాడారు. ఈసన్మానం కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కే వెంకటేష్. ఎన్పిఆర్డి జిల్లా నాయకులు, చెన్నయ్య కెవిపిఎస్ మండల నాయకులు, మని వర్ధన్, చిరంజీవి, మన్యం, మాసన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని సమస్యలు లేకుండా పరిష్కరించాలి

### - మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న



**ఉండవెల్లి సూర్య న్యూస్:** గ్రామా ల్లోనూ సమస్య లు లేకుండా పంచా యతీ కార్యదర్శి చర్యలు తీసుకో వాలని ఉండవల్లి మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని కంచిపాడు గ్రామంలో పర్యవేక్షించి. అక్కడ మెయి ను పైపులైను లీకేజ్ కావడంతో మట్టి తొలగించి పైపు ద్వారా లీకులు లేకుండా గ్రామానికి నీళ్లు సరిపడా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామంలో లీకేజీల ప్రభావం లేకుండా పరిశుభ్రమైన నీళ్లు అందించి ప్రజలు కాపాడాల్సిన బాధ్యత స్థానిక అధికారుల పైన ఉన్నదని స్థానిక అధికారులకు తెలిపారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. గ్రామంలో లీకేజీని సరి చేయడం వలన గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ బిల్డథాన్ ప్రత్యక్ష కార్యక్రమంను విద్యార్థులతో కలిసి వీక్షించిన ఎంఈఓ సురేష్



**మల్దకల్ సూర్య న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు సోమవారం జాతీయ స్థాయిలో ప్రారంభమైన వికసిత్ భారత్ బిల్డథాన్ 2025 ప్రత్యక్ష కార్యక్రమాన్ని మండల విద్యాధికారి సురేష్ విద్యార్థినివిద్యార్థులతో కలిసి వీక్షించడం జరిగినది.యువత ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంను కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ ప్రారంభించారు. దేశంలో ఆవిష్కరణలను బలోపేతం చేయడంతో పాటు యువతను వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామ్యం చేయడానికికేంద్రం సరికొత్త కార్యక్రమాన్ని నిర్వహించనుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వికసిత్ భారత్ బిల్డథాన్ 2025లో ఉత్సాహంగా పాల్గొనాలని దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ సందర్భంగా ఎంఈఓ సురేష్ విద్యార్థులతో మాట్లాడుతూ విక్షిత్ భారత్ - 2047లో భాగంగా భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో రూపొందించబడిన ఒక సమగ్ర పథకం. ఇందులో భాగంగా విక్షిత్ భారత్ బిల్డథాన్ అనేది 6వ తరగతి నుంచి 12వ తరగతుల విద్యార్థుల కోసం రూపొందించబడిన ఒక పోటీ అని ఈ కార్యక్రమం గురించి విద్యార్థులకు వివరించారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో ఏజెన్సీలోని ప్రశాంత్‌నగర్ గ్రామ పంచాయతీ

### - అక్కడ రోడ్లు బడి గుడి శిథిలం మంచినీరు రావాలంటే ఎదురుచూపే

### - ప్రభుత్వాలు మారుతున్న అభివృద్ధికి నోచుకోని గ్రామం







**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** గడిచిన 20 సంవత్సరాల నుండి భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో అభవృద్ధికి నోచుకోలేని గ్రామం ఏదైనా ఉందంటే అది అచ్చంపేట నియోజక వర్గంలోని అమ్రాబాద్ మండలం ప్రశాంత్ నగర్ గ్రామ పంచాయతీ ఎందుకంటే అక్కడ మొత్తం మాదిగలే ఉండేది,అగ్రవర్ణాల వారు డబ్బున్న వ్యక్తులు ఎవరు ఉండరు ఇంకా దళిత బడానేతలకు మా వాడలో ఏం పని అని అదే గ్రామానికి చెందిన బొడ్డు శ్రీకాంత్ ఆవేదన వ్యక్తంచేశారు మా గ్రామంలో పొద్దున లేస్తే పొట్ట చేత పట్టుకొని కూటికోసం కోటి విద్యలు అన్నట్టుగా జీవనాధారం ఎల్లదీస్తున్న ఒక చిన్న గ్రామం అక్కడ రోడ్డు,బడి,గుడి శిథిలం మంచినీరు రావాలంటే ఎదురుచూపే మిషన్ భగీరథ నీళ్ళు రావాలంటే తూర్పుకు దండం పెట్టినట్టే చౌక ధరల దుకాణానికి రెండు కిలోమీటర్ల నడక మార్గమే కర్మ బాగోలేక ఆరోగ్య సమస్యలు తలెత్తితే కంటికి దగ్గర కాలికి దూరమే అన్నటు వుంది పరిస్తితి మా గ్రామానికి ఇంత గండమా దారి చూపే నాధుడే లేడా ఎదురుచూపలు తప్ప చేసేదేమీ లేదు ఎందుకు లేదు ఉండొచ్చు కాకపోతే వడ్డించేవాడు మనవాడు అయితే మనం చివరి బంతిలో కూర్చున్న అన్ని మన కంచాన చేరుతాయి అనే సామతను గుర్తు చేసుకుంటున్నాం ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు ఎంపీలు దళితులే ప్రస్తుతానికి ముఖ్యమంత్రి సైతం ఇదే నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తే పేరు పెద్ద ఊరు దిబ్బ అన్నట్లుగా ఎంతమంది ఉంటే ఏమి లాభం అభివృద్ధికి నోచుకోలేని గ్రహణం పట్టిన గ్రామం ఆ గ్రహణం ఎప్పుడు వీడుతుందో ఏమో అని ఎదురుచూపులు మా దళితవాడ నుండి మా ఎమ్మెల్యే ఎంపీ ముఖ్యమంత్రి ఇకనైనా మా గ్రామాని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తారని ఆశిస్తు ప్రజా ప్రతినిధులు ఎవ్వరు మా గ్రామ అభివృద్ధిని పట్టించుకోకపోతే జరగబోయే పంచాయతీ ఎలక్షన్ బైకాట్ చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొయ్యల భరత్ కుమార్, శేఖర్, సంపత్, చింటూ, గణేష్, చంటి, శివ, ఉదయ్, శ్రావణ్ తదితరులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## జర్నలిస్టును బెదిరించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### - టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు పి.విజయ్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వి గోల్డ్ జిమ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న వ్యక్తిని కొంతమంది వ్యక్తులు అకారణంగా మూకుమ్మడిగా దాడి చేసిన ఘటనపై విజయక్రాంతి ప్రతినిధి బొడ్డుపల్లి మల్లేష్ వార్త కథనాన్ని ప్రచురించి దాడి ఘటన వెలుగులోకి తీసుకురావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై వార్తా కథనాన్ని రాసిండని సదరు విజయక్రాంతి ప్రతినిధి ఇంటి వద్దకెళ్ళి బెదిరింపులకు పాల్పడిన మారి కార్తీక్ గౌడ్ అనే వ్యక్తితో పాటు అతని అనుచరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు పి విజయ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులుని జర్నలిస్టు సంఘం నేతలతో కలిసి బెదిరింపులకు పాల్పడిన నిందితులపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. అవినీతి అక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, సంఘ విద్రోహ శక్తులపై నిత్యం వార్త కథనాలను రాసే జర్నలిస్టులపై ఇలాంటి ఆకతాయిలు బెదిరింపులకు పాల్పడితే శిక్షించాలని కోరారు. గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను నిలువరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షులు రాంప్రకాష్, జర్నలిస్టు సంఘం నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఐజ ఆస్పత్రిని నేటికి పట్టించుకోని అధికారులు





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలోని 30 పడకల ఆసుపత్రిని గత ప్రభుత్వం నిర్మించినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన నాయకులు మాట్లాడుతూ నెర్రలు బారిన ఐజ 30 పడకల ఆసుపత్రి పట్టించుకోని రేవంత్ రెడ్డి సర్కార్ అంటూ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. 80 లక్షల ఖర్చు తో నిర్మించిన ఆసుపత్రి, శిథిలవస్థకు మరియు గబ్బిలాలకు నిలయంగా మారడం రేవంత్ రెడ్డి సర్కార్ కు సిగ్గు చేటు. కొత్తగా ప్రభుత్వం ఆస్పత్రిలో నిర్మించడం పక్కకు ఉంచితే కనీసం నిర్మించిన ఆసుపత్రులను సైతం ప్రారంభించిన ఈ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి మేలు చేస్తుందో చెప్పాలి అన్నారు. పేదలకు అందే వైద్యం పైన నిర్లక్ష్యం , ఐజ మండల 30 పడకల ఆసుపత్రి భవనం ను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో వినతిపత్రంను అందజేసిన జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య , ఐజ మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రి లక్షల రూపాయలతో కట్టించి ఇవాళ శిథిలావస్థకు చేరుకున్న పరిస్థితి ఉన్నది. ఇందులో ఇప్పటికే గోడలు పగుళ్ళు వచ్చాయి. కిటికీలు, డోర్లు పగిలిపోయినవి. లోపల సిగరెట్లు మందు సీసాలతో స్వైర విహారం చేస్తున్నాయి. కేవలం కేసీఆర్ నిర్మించినారు అనే అక్కసుతో దాన్ని ప్రారంభించకుండా సామాన్య ప్రజలకు వైద్యాన్ని అందించకుండా మూర?ంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ ఇలాంటి చిన్నపిల్లల పనులు మానుకోవాలని అన్నారు . ఇవాళ ఈ మండల కేంద్రానికి దాదాపుగా 70 గ్రామాల ప్రజలు నిత్యం వస్తూ ఉంటారు. తక్షణమే 30 పడకల ఆసుపత్రి పైన నిర్లక్ష్యంను వీడనాడి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, రమేష్, రవి తదితరులు ఉన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు డబ్బులు మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్.సంతోష్ కు వినతిపత్రం అందజేత



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** భారత్ మాల రోడ్డు క్రింద భూములు కోల్పోయిన రైతులకు రెండో విడత అవార్డు డబ్బులు మంజూరు చేయాలనీ భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మాచర్ల ప్రకాష్ అన్నారు. గట్టు, గంగిమాన్ దొడ్డి, సల్కపురం రైతులతో కలసి ఆయన జిల్లా కలెక్టర్ సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నెలలుగా రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రెండో విడత డబ్బులు మంజూరు చేయకపోవడం చాలా అన్యాయమని, రైతులకు రావాల్సిన డబ్బులు వారి ఖాతాలో జమ కాకపోతే భారత్ మాల రోడ్డు పనులు నిలిపివేస్తామన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగిమాన్ దొడ్డి మాజీ సర్పంచ్ సంతోష్, వివిధ గ్రామాల బాధిత రైతులు పాల్గొన్నారు.

## ప్రధాని, ఎంపి చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** వెనుక బడిన జిల్లాల రైతుల శ్రేయస్సు కోసం ప్రధాని నరేంద్రమోడీ పిఎం దన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రధాని నరేంద్రమోడీ, ఎంపి.డికె. అరుణ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కెంచే శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ పతకంకింద నారాయణపేట జిల్లా ఎంపిక కావడం జిల్లా రైతుల అదృష్టమని అన్నారు.పి ఎం దన్ ధాన్య కృషి యోజన ద్వారా వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఈ పథకం 6 ఏళ్ల పాటు కొనసాగుతుందని ఏడాదికి జిల్లాకు 240 కోట్ల నిధులు మంజూరు అవుతాయని తెలిపారు.దీంతో వెనుక బడిన జిల్లాల్లో వ్యవసాయ రంగం కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు.నారాయణపేట జిల్లా ను ఈ పథకం మంజూరు చేసిన ప్రధాని నరేంద్రమోడీ కి అందుకు కృషి చేసిన పాలమూరు ఎంపి డి కే అరుణ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్,రఘు రామయ్య గౌడ్ ,మిర్చి వెంకటయ్య,సత్య రఘు పాల్,గోపాల్ యాదవ్,శ్రీపాద,శ్యామ్ సుందర్ రావు,వద్దే దత్తు,మాజీ సర్పంచ్ శివప్ప,పళ్ల రఘు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎబుక్ఆన్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం

**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టడం జరిగిందని ఈ శిక్షణలో ఉపాధ్యాయులు కోడింగ్ డాటా ,సైన్స్ ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజైన్ థింకింగ్, డిజిటల్ సిటిజెన్షిప్ అనే అంశాలపై శిక్షణ ఉంటుందని ఇక్కడ నేర్చినటువంటి అంశాలను విద్యార్థులకు బోధించినచో విద్యార్థులకు ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో దామరగిద్ద, నారాయణపేట్ ,ధన్వాడ ,మరికల్ నాలుగు మండలాల నుండి 45 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ మండల విద్యాధికారి కృష్ణారెడ్డి మధ్యాహ్న భోజనం పథకం ఇన్చార్జ్ అధికారి యాదవ్ శెట్టి మరియు రిసోర్స్ పర్సన్ అమృత్, తిప్పన, నయుం, చంద్రశేఖర్, కోర్స్ డైరెక్టర్ సురేష్ కుమార్, పాల్గొన్నారు.

## ఈనెల 19న ఉమ్మడి జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలు



**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈనెల 19న ఆదివారము ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలు 14,16,18, సంవత్సరాల లోపు బాల బాలికలకు 5నుండి 10కి.మీ 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు, పురుషులకు 10నుండి 20 కి.మీ పోటీలు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డు లో నిర్వహించి, గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేసి, ఈనెల 31 నుండి నవంబర్ 2 వరకు రంగారెడ్డి జిల్లాలో జరుగు, రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీలకు పంపుతామని, సైక్లింగ్ సర్టిఫికెట్స్ స్పోర్ట్స్ కోటాలో ఉపయోగపడతాయని, సైకిలింగ్ పోటీలలో పాల్గొను వారు సొంత సైకిల్ తో, హెల్మెట్, బోనఫైడ్, ఆధార్ కార్డ్, క్రీడా దుస్తులు ధరించి, పాస్పోర్ట్ ఫోటోలతో ఉదయం 8 గంటలకు మక్తల్ స్టేడియం గ్రౌండ్ లో రిపోర్టు చేయాలని, ఆసక్తిగల సైకిల్ రైడర్స్ ప్రాక్టీస్ చేసుకోవాలని, మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు. అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్ ,బి. గోపాలం, కోశాధికారి పిడి ,బి. రూప తెలిపారు.

## విద్యార్థులకు పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం



**మక్తల్ సూర్య న్యూస్:** పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్లే గ్రౌండ్ స్కూల్ లో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించడంతో పాటు అదే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్లు మంజుల, విజయలక్ష్మి, ఎస్.మంజుల, వెంకటమ్మ, చంద్రకళ, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన నిధులు తెస్తా.. జడ్చర్లను పూర్తిగా అభివృద్ధి చేస్తా..

- వరద కాల్వల నిర్మాణానికి అదనపు నిధులు తీసుకొస్తా
- రూ.12.5 కోట్లలో పాత బజారుకు ప్రాధాన్యతనిస్తా
- మరో రూ.70 కోట్లు తీసుకొచ్చేందుకు కృషి చేస్తా
- లే అవుట్లలో నిబంధనలకు విరుద్ధంగా గతంలో అనుమతులు
- మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయకుండా తప్పించుకున్న రియల్టర్లు
- అభివృద్ధి చేయని రియల్టర్లను ప్రజలు నిలదీయాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల రూరల్, సూర్య న్యూస్:** జడ్చర్ల పట్టణంలో వరద నీటి కష్టాలను శాశ్వితంగా తొలగించడానికి అవసరమైన అదనపు నిధులను తీసుకువస్తానని, జడ్చర్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. వరద నీటి కాల్వల నిర్మాణం కోసం ఇది వరకే మంజూరైన రూ.14 కోట్లు కాకుండా, ప్రస్తుతం రోడ్లు, డ్రైన్ల కోసం రూ.12.5 కోట్లు కూడా మంజూరయ్యాయని, ఇవి కాకుండా మరో రూ.70 కోట్లు జడ్చర్ల అభివృద్ధి కోసం తీసుకురావడానికి కృషి చేస్తున్నానని వెల్లడించారు. జడ్చర్ల, బాదేపల్లి, కావేరమ్మపేట ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. జడ్చర్లలో రూ.14 కోట్లతో చేపడుతున్న వరద కాల్వల (స్టామ్ వాటర్ డ్రైన్స్) నిర్మాణానికి అనిరుధ్ రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేసి, నిర్మాణ పనులను ప్రారంభించారు. జడ్చర్ల పట్టణంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ముంపునకు గురవుతున్న ప్రాంతాలకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగానే ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియా ప్రతినిధులనుద్దేశించి మాట్లాడారు. పట్టణంలో వరద నీటి కష్టాలను పూర్తిగా తొలగించడానికి, వాన నీళ్లు రోడ్లపై నిలుకుండా చేయడానికి వరద కాల్వల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. దీనికోసం ప్రస్తుతం తీసుకొచ్చిన నిధులు కాకుండా అదనపు నిధులను తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు. పట్టణ ప్రగతి లో భాగంగా ప్రస్తుతం మంజూరైన రూ.12.5 కోట్ల నిధులలో రూ.5 కోట్లను జడ్చర్ల పాత బజారు ప్రాంతానికే కేటాయించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. కావేరమ్మపేట కూడా తమ సొంత గ్రామమే అని ఆ ప్రాంతాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిలర్లు కూడా తమ ప్రాంతాలకే నిధులన్నీ ఇవ్వాలని పట్టుబట్టకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని అనిరుధ్ రెడ్డి కోరారు. జడ్చర్ల పట్టణ అభివృద్ధి కోసం రూ.70 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఈ నిధులు మంజూరైతే జడ్చర్ల పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుంతని అభిప్రాయపడ్డారు. కాగా జడ్చర్ల ప్రాంతంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు తాము వేసిన లే అవుట్లలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిన తర్వాత మాత్రమే మున్సిపాలిటీ మార్టిగేజ్ ను విడుదల చేయాల్సి ఉండగా, ఎలాంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయకుండానే గతంలో ఉన్న బీఆర్ఎస్ నేతల సహకారంతో మార్టిగేజ్ ను విడిపించుకుపోయారని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. వాళ్లు చేయాల్సిన పనులు అప్పుడు చేయకపోగా ప్రైవేటు లే అవుట్లలో అభివృద్ధి చెందిన నివాసిత ప్రాంతాలను అభివృద్ధి చేసే భారం తమ మీద పడిందని వాపోయారు. ఈ సందర్భంగా కొందరు రియల్ వ్యాపారుల పేర్లను ప్రస్తావిస్తూ తాము చేయాల్సిన పనులు చేయకుండా తప్పించుకుపోయిన రియల్టర్లను నడిరోడ్డున నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ కోనేటి పుష్పలత, కమీషనర్ లక్ష్మారెడ్డి, ఇతర కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహించాలి




**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** మండల ప్రత్యేక అధికారులు,జిల్లా అధికారులు సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలను ప్రతి నెల రెగ్యులర్ గా తనిఖీ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కె.జి.బి.వి లను ప్రతి నెల మొదటి వారం తనిఖీలు నిర్వహించాలని,తనిఖీ రిపోర్ట్ ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను మెరుగుపరచాలని, ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మెనూ పాటించాలని, మెనూ పాటించకుంటే తనిఖీలో గమనించిన లోపాలపై షోకాజ్ జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈనెల 16న రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి. ఈ నెల 16 న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహబూబ్‌నగర్ జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి అనంతరం రాష్ట్ర గవర్నర్ ఈనెల 16న ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 12.30గంటల వరకు మహబూబ్‌నగర్ పాలమూరు యూనివర్సిటీ చాన్సలర్‌గా స్నాతకోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2.10 గంటల నుండి 2.45 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, టి.బి.అధికారులతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించనున్నారు.తర్వాత 2.45 గంటలకు రచయితలు, కళాకారులు, ప్రముఖులతో ముఖాముఖిలో పాల్గొంటారని తెలిపారు. గవర్నర్ పర్యటనకు అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రోటోకాల్ ఏర్పాట్లు ఆర్.డి.ఓ, తహశీల్దార్, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ అదనపు ఎస్.పి., స్టార్‌లు ఏర్పాట్లు డి.ఆర్.డి.ఓ., మెప్మా పి.డి,దయాస్ మున్సిపల్ కమిషనర్‌లు పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

### - ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని ఎమ్మార్పీఎస్ వి.హెచ్.పీ.ఎస్,ఎం.ఎస్.పీ, ఎం.ఎస్.ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జి బుర్రి సతీష్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్.గవాయి వాదనలు వినిపిస్తున్న సమయంలో దాడికి పాల్పడడం హేయమైన చర్య అని ఆ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని డిమాండ్ చేశారు. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి,రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఉందని, దళిత,పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసిందన్నారు. ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక అహంపూరితంగా దాడికి తెగబడ్డారని,తక్షణమే దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్ష పడేలా ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తును జరిపించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జాతీయ సీనియర్ నాయకులు కొంకల భీమన్న, ఎమ్మార్పీఎస్ దండోరా సీనియర్ నాయకులు గంజిపేట శంకర్,భాస్కర్, బండారి ఏసన్న,కోళ్ళ మహేష్, ఏసోబు, సంధ్యపు ఏలియా,నరసింహులు, ఎండి.అరిఫ్, ఎండి.సుభాన్, వెంకటరమణ, సంజీవులు,బీసమ్మ,మంజుల, శామ్ సోన్, కురువ ఆంజనేయులు, అంజి,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు

**- వనపర్తి జిల్లాలో మాధ్యలోనే చదువు మానేసిన 181మంది విద్యార్థులను తిరిగి కళాశాలల్లో చేర్పించాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లాలో బాల్య వివాహాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సెప్టెంబర్ 17 నుండి ప్రారంభమైన పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన లక్ష్యాలు, చేపట్టిన కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లాలో 498 మంది ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలను ఎన్.ఆర్.సి. సెంటర్ లో వైద్యంతో పాటు పౌష్టికాహారం అందించి వైద్యం చేయించినట్లు తెలిపారు. జనవరి, 1 నుంచి ఇప్పటి వరకు వనపర్తి జిల్లాలో 31 బాల్య వివాహాలు కేసులు నమోదు అయినట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో 181 మంది విద్యార్థులు కళాశాల నుండి మధ్యలోనే చదువు మానేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో 121 అబ్బాయిలు ఉండగా 60 మంది అమ్మాయిలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన జిల్లా కలెక్టర్ చదువు మానేసిన అమ్మాయిలు ఎక్కడున్నారో గుర్తించి తిరిగి కళాశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ, సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోను జిల్లాలో బాల్య వివాహాలు నిర్వహించడానికి వీలు లేదని ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే మాత్రం అమ్మాయి, అబ్బాయి తల్లిదండ్రులతో పాటు వివాహంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి పై చట్టరీత్య కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అక్టోబర్ 15న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామస్థాయి కమిటీలు సమావేశాలు నిర్వహించి అదే రోజున మండల కమిటీలో ఏర్పాటు చేయాలని డి.పి.ఓ, డి.ఆర్.డి.ఎ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 17న జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలకు సంబంధించిన ముందస్తు సమాచారం 1098 లేదా 100 లేదా 112 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.పౌష్టికాహార లోపంతో ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలను క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్యవంతులుగా ఉండేటట్లు సంబంధిత అంగన్వాడి కార్యకర్తలు చూసుకోవాలని సూచించారు. ఈ వారంలో తల్లి పాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, అవగాహన కార్యక్రమానికి గర్భిణీ, బాలింత మహిళల భర్తలు సైతం సదస్సుకు హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు. అనంతరం ఆర్.డి.ఎస్.స్వచ్ఛంద సంస్థ చిన్నమ్మ థామస్ వారు రూపొందించిన "ఇచ్చట బాల్య వివాహం నిర్వహించబడవు" అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిల్లలకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు పాల్గొని అన్న ప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు, గర్భిణులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి పి డి ఆర్ డి ఓ ఉమాదేవి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునికి సన్మానం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జడ్చర్ల బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నరసింహ రావు కళ్యాణి గారిని హిందీ ప్రచార సమితి నిర్వాహకులు,అధ్యక్షులు మరియు హిందీ ఉపాధ్యాయులు పూలమాల, శాలువ మరియు నారికేళం తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు హరినారాయణ భట్టడ్ మాట్లాడుతూ పేట జిల్లాకు చెందిన డాక్టర్ నర్సింహా రావు కళ్యాణి విద్యార్థులకు ఆదర్శం అని అన్నారు.వీరి విద్యార్థులు రాష్ట్ర,దేశ,విదేశాలలో ఉన్నతమైన స్థానంలో ఉన్నారని తెలిపారు.ఎంతో మంది విద్యార్థులను భావిభారత పౌరులుగా చేసినందుకు సరి అయిన గౌరవం లభించిందని హర్షం వ్యక్తం చేశారు.ప్రతి ఉపాధ్యాయుడు వారిని ఆదర్శం తీసుకొని చక్కగా బోధించి ,గొప్ప విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్ నాథ్ కాంబ్లే, సుఖ్ దేవ్,రాకేష్,హెచ్. నర్సింహా,విఠల్ రావు, బల్బీర్,దీపక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజోలి మండల సమస్యలను పరిష్కరించండి అంటూ రాజోలి ప్రజలు ఎం ఎల్ సి మరియు ఎం ఎల్ ఏ లకి వినతి పత్రం



**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి గ్రామప్రజలు ఎం ఎల్ సి మరియు ఎం ఎల్ ఏ లను కలిసి రాజోలి మండల కేంద్రము లోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు అందులో మొదటిది రాజోలి నుండి శాంతి నగర్ వరకూ రహదారి గుంతలు ఏర్పడి ప్రయాణించడానికి చాలా నరకప్రయంగా మారిందని ఈ సమస్యను పరిష్కరించేలా రహదారిని బాగుచేయించాలంటూ మరియు శ్రీ రామ్ నగర్ కాలనీ లో వర్షపు నీరు వెళ్ళడానికి డ్రైనేజీ కాలువ లేనందున నీరు వెళ్ళడానికి మార్గం లేదు మరోవైపు ఆగిన వర్షపు నీటి వలన వ్యాపించే దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు వలన చాలా సమస్య గా ఉందని మరియు చేనేత రుణ మాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పి సంవత్సరం దాటిపోయింది ఇంతవరకు రుణ మాఫీ కాలేదు కావున త్వరగా రుణ మాఫీ అయ్యేలా చూడాలని వినతిపత్రం అందజేశారు ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎం ఎల్ సి చల్లా వెంకట్రామిరెడ్డి ఎం ఎల్ ఏ విజయుడు ఇరువురు హామీ ఇచ్చారని తెలియజేసారు ఈ కార్యక్రమంలో రాజోలి మండల బి ఆర్ ఎస్ నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి మధు కే. విరేష్ బాబు ఎం.సురేష్ యు. నాగేష్ సి.ఈరన్న శివ బాబు వీరేష్ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆలంపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ఐజ సూర్య న్యూస్ :** రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ గద్వాల్ జిల్లాలో రాజకీయం తారుమారవుతున్నది సోమవారం రోజున బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని కండువా కప్పి ఆహ్వానం పలికిన ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ , హైదరాబాద్ లోని ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ నివాసంలో అలంపూర్ నియోజక వర్గం అయిజ మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూంపురం నరసింహ రెడ్డి ,ఉప్పల తిప్పన్న లు మరియు కురువ రమేష్ మాజీ టెంపుల్ డైరెక్టర్,రంగన్న గౌడ్ ముగినుపల్లి మాజీ సర్పంచి,కురువ నాగేద్ర , బోయ ఆంజనేయులు ,నాగేంద్ర, అంజి,దాసప్ప తిమ్మప్ప, కురవ భీమన్న, కురవ భీమేశ్ తదితరులు బిఆర్ఎస్ పార్టీని వదిలి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని చెప్పారు. వారికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు . ఈ కార్యక్రమంలోఅలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొడ్డప్ప కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నియోజకవర్గంలో పావులు కదుపుతున్నారు.

## హాస్టల్ వార్డెన్ సస్పెండ్

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్లలో గల ప్రభుత్వ పాఠశాల బాలికల వసతిగృహం(హాస్టల్)వార్డెన్ బందెమ్మను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఉత్తర్వులు జారీ చేశారు.ఈనెల 11వ,తేదీన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటగదిని విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని,కూరగాయలు లేని నీళ్ల చారు(సాంబార్)ను, విద్యార్థులు ఎలా తింటారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ,వార్డెన్ బందెమ్మను సస్పెండ్ చేసినట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిరా తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా తగ్గని అహంకారం

**- బిజెపి పార్టీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయిన కొమ్ము సురేష్**



**కొత్తకోట రూరల్ సూర్య:** మీరు మీ కుటుంబం తెలంగాణ రాష్ట్రానికి పనికిరారు. అహంకారం మాటలు ఇంకా తగ్గించుకోలేదు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని కొత్తకోట పట్టణ బిజెపి నాయకులు కొమ్ము సురేష్ అన్నారు. తెలంగాణ ప్రజలు కర్ర కాచి వాత పెడితే కూడా ఇంకా నీకు సిగ్గు రావడం లేదు. మీ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. తెలంగాణ రాష్ట్రానికి అధికారం పోయాక పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు మీకు ఇంకా గుణపాఠం చెప్తారు. 10 సంవత్సరాల్లో మీరు చేసింది ఏమీ లేదు మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారు .నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక వాళ్ళ జీవితాలతో చెలగాటమాడారు. మీ కుటుంబము మీ నాయకులు తెలంగాణ ను దోచుక తిన్నారు. మీరు బిజెపి గురించి మాట్లాడతారా అధికారం కోల్పోయాక ఏం మాట్లాడుతున్నారో మీకు అర్థం కావడం లేదు మీ మాట తీరు మార్చుకోకపోతే శాశ్వతంగా తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని మర్చిపోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బీజేపీ నాయకులు కొమ్ము సురేష్ అన్నారు.

## బాణసంచా విక్రయదారులు అనుమతి తీసుకోవాలి : ఎస్పీ



**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లా ప్రజల భద్రత, క్షేమం దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయాల కోసం డివిజినల్ స్థాయి పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వచేసిన, తయారుచేసిన, దుకాణాలను నెలకొల్పిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా విక్రయాలు జరిపినా, ప్రేలుడు పదార్థాల చట్టం-1884 మరియు రూల్స్-1933 సవరణ 2008 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎన్నికలకు కసరత్తు

**- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి. నారాయణస్వామి**





**అచ్చంపేట సూర్య న్యూస్ :** తెలంగాణ కార్యక్రమం థీమ్‌తో టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు ఎన్నిక కోసం అధిష్టానం శనివారం కసరత్తును ప్రారంభిం చింది. సోమవారం అచ్చంపేట పట్టణం లోని ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అచ్చంపేట నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలోడిసిసిఅధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే గా చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి పరిశీలకు లు, పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి నారాయణస్వామి, మరియు టిపిసిసి పరిశీలకులు అమీర్అలీఖాన్, సంధ్యారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో అబ్జర్వర్లు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడమే ఈ కార్యక్ర మం ముఖ్యఉద్దేశం అన్నారు. ఈస్ఫూర్తితో ఏఐసీసీ అబ్జర్వర్లు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నాయకులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలను సేకరిస్తు న్నారని చెప్పారు. కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రతి నాయకుడితో తాము వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని టీపీసీసీ, ఏఐసీసీకి నివేదిస్తామన్నారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అప్రూబాద్ గ్రామ ముస్లిం యువకులు.

**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అప్రూబాద్ గ్రామం ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన బాబు టమేట్రీఉ తల్లి రేనమ్మ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరగడంతో వారి ఆర్థిక స్తోమత బాగోలేక



చికిత్స కోసం వెళ్లలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతూ ఇంట్లోనే ఉంటూ సహాయం కోసం వేచిచూస్తున్న క్రమంలో ఈ విషయం తెలుసుకున్న అప్రూబాద్ గ్రామ ముస్లిం మైనారిటీ యువకులు తెలుసుకొని కులమతాలకు అతీతంగా మీకు అండగా మేముంటం అంటూ వారికి ధైర్యాన్నిచ్చి 8 వేళ రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ క్రమంలో ముస్లిం యువకులు చేస్తున్న సేవ కార్యక్రమాన్ని స్పందించిన సిపిఎం ట్రస్ట్ ఛైర్ పర్సన్ డాక్టర్ అనురాధ నేను కూడా నా వంతు సహకారం అందిస్తానని సిబిఎం అంబులెన్స్ ను పంపి వారు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి వెళ్ళటానికి సహకరించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు పశువులు మరియు గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పశువైద్యాధికారి డా. జి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా అక్టోబర్ 15వ తేదీ బుధవారం రోజున మామిళ్లపల్లి గ్రామంలో టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.



గ్రామంలోని అన్ని పాడి రైతులు మూడు నెలల పైబడిన పశువులు మరియు గేదెలకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీకాల కార్యక్రమం సజావుగా సాగేందుకు పాడిరైతులు గ్రామంలో అనుకూలమైన ఒక ప్రదేశాన్ని ముందుగా నిర్ణయించి, తమ పశువులను అక్కడికి తీసుకురావాలని, పశువైద్య సిబ్బందికి సహకరించాలని సూచించారు.డా. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ వ్యాధి పశువుల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ప్రతి రైతు జాగ్రత్తగా వ్యవహరించాలని, టీకాలు వేయించుకోవడం ద్వారా పశువులను రక్షించవచ్చని కోరారు.

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల గోడపత్రిక విడుదల చేసిన శంకర్ నాయక్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ సోమవారం రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహా కార్యదర్శి ఎం శంకర్ నాయక్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్లో ఈనెల 14,15 తేదీలలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని అమహాసభలకు మునిసిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చేయాలని కోరారు. రెండు సంవత్సరాలుగా చేసిన ఉద్యమాలు పోరాటాలు సమీక్ష చేసుకొని భవిష్యత్తు కార్యాచరణ ఈ మహాసభలో రూపొందిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేసే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాండు, హుస్సేన్, లక్ష్మయ్య,బాలయ్య, వెంకటయ్య, సురేష్, తదితరులు ఉన్నారు.

## నిందితుని అదుపులోకి తీసుకున్న ఎస్సై బి నరేష్

**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని కోహినూర్ గార్డెన్స్ లో ఈనెల 7న ఐదున్నర క్వింటాల జెసిబి యంత్ర సామాగ్రి ఇనుప సామాను చోరీ చేసిన నిందితుని సోమవారం అదుపులోకి తీసుకుని రిమాండ్ పంపినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు, కోహినూర్ గార్డెన్స్ యజమాని ఎండి షరీఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలకపల్లి లోని హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా నాగర్ కర్నూల్ కు చెందిన మాండ్ల ఆనంద్ పట్టుబడ్డాడు, అతడి నుంచి ఇనుప సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు, కేసు ప్రకారం ఈ మేరకు నిందితుడు ఆనందును రిమాండ్ కు పంపినట్లు ఎస్సై నరేష్ తెలిపారు,

## అమ్మాయి మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి. ఎస్ఎఫ్ఐ డిమాండ్

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** గురుకులాలో చనిపోయిన ప్రియాంక మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ సోమవారం డిమాండ్ చేశారు. ప్రియాంక (15 సంవత్సరాలు )ఆత్మహత్య చేసుకుందని హాస్టల్ వార్డెన్లు చెప్పారు. మల్దకల్‌లో సీటు వస్తే అక్కడనుండి ఆమెకు మహబూబ్ నగర్ గురుకులానికి బదిలీ చేశారు. మూడురోజుల క్రితం హాస్టల్ వాతావరణం బాగాలేదని తల్లిదండ్రులకు చెప్పిందని అయితే తాము



సోమవారం వస్తామని కూతురికి నచ్చజె చెప్పారు. సోమవారం ఉదయం హాస్టల్ బాత్రూంలో ఉరివేసుకొని చనిపోయినట్లు హాస్టల్ వార్డెన్లు అక్కడ ఉన్న స్టాఫ్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం ప్రిన్సిపల్ తో మాట్లాడితే అమ్మాయి గత కొన్ని రోజులుగా హాస్టల్లో ఉండడానికి ఇబ్బంది పడిందని ప్రతిరోజు వాళ్ళ తల్లిదండ్రులకు కాల్ చేసేదని అలాగే గత కొంతకాలంగా తన నోట్ పుస్తకంలో లెటర్ రాసిందని అంతలోనే ఇలా జరిగిందని ప్రిన్సిపల్ వివరణ ఇచ్చిందని. కావున అమ్మాయి మృతిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని వాళ్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ ,నాయకులు జ్ఞాపిక, హేమలత, నవ్య, జాఫర్ పాల్గొన్నారు.

## కిశోర బాలికలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. అంగన్వాడి టీచర్ అలివేలు

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కిషోర్ బాలికలు పోషకాహారం కలిగిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని అంగన్వాడి టీచర్ అలివేలు తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో పోషణ్ అభియాన్



కార్యక్రమాన్ని నిర్వహించారు, కిషోర్ బాలికలకు ఆహారం, పెరుగుదల గురించి అవగాహన కల్పించారు, ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు, పప్పు దినుసులు వంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని అలివేలు సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం షమీం ఫాతిమా, జంగమ్మ, స్వప్న, షాజహాన్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## వాహనదారులు జరభద్రం

**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో నాగర్ కర్నూల్, అచ్చంపేట ప్రధాన రహదారి వెంట తాగునీటి పైపు లీకేజీలను మరమ్మత్తులు చేపట్టి వదిలేయడంతో అక్కడ నెలకొన్న గుంతలు వాహనదారుల రాక పోకలకు ప్రమాద కరంగా మారాయి, మార్కెట్ యార్డ్ గేటు ఎదురుగా, బరోడా బ్యాంక్ ముందర పైపులైన్ లీకేజీ మరమ్మతు గుంతలు వర్షానికి బురద మయంగా మారాయి,





వాహన దారుల రాక పోకలకు ప్రమాదకరంగా మారడంతో నిరసన వ్యక్తం చేస్తున్నారు, నెలలు గడుస్తున్న గుంతల సమస్య ఎవరికి పట్టకుండా పోతుందని విమర్శిస్తున్నారు, ఇప్పటికైనా గుంతల్లో మొరం తరలించి వాహనదారుల రాకపోకల ఇబ్బందులను తొలగించాలని వారు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## 72 గంటల సమ్మెలో పాల్గొన్న రోజువారి కార్మికులు.

**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న రోజువారి కార్మికులు తమ వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నుంచి 72



గంటల పాటు సమ్మెకు దిగారు ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని 35 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, ప్రభుత్వం స్పందించకపోవడంతో 72 గంటల నిరసన కార్యక్రమానికి దిగడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు.

## అంతరాష్ట్ర రహదారిపై గుంతలు పూడ్చివేత.

- సొంత ఖర్చులతో మట్టిని వేయించిన....

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకుడు వన్నప్ప.

**కె.టి.దొడ్డి సూర్య న్యూస్:** మండలంలోని నందిన్నె గ్రామంలో గద్వాల – రాయచూరు అంతరాష్ట్ర రహదారిపై ఏర్పడిన గుంతల సమస్య తీవ్రంగా ఉండడంతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకుడు వన్నప్ప స్పందించి స్వంత ఖర్చులతో మట్టిని వేయించి ఉదారతను చాటుకున్నారు. కురిసిన వర్షానికి రోడ్లు గుంతలమయం కావడంతో నిత్యం వాహనదారులకు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇబ్బందులు తలెత్తకుండా నందిన్నె





గ్రామంలో రోడ్లపై ఉన్న గుంతలను ట్రాక్టర్ ద్వారా మట్టిని వేయించి చదును చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు తిమ్మప్ప,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ లో ఉరివేసుకుని విద్యార్థిని మృతి

**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన నాగేష్, పద్మమ్మ దంపతుల కూతురు ప్రియాంక (15) ఆత్మహత్య చేసుకుందని సోమవారం హాస్టల్ వార్డెన్లు తెలిపారు. మల్దకల్ లో సీటు వస్తే అక్కడ నుండి ఆమెకు మహబూబ్ నగర్ గురుకులానికి బదిలీ చేశారు. మూడు రోజుల క్రితం హాస్టల్ వాతావరణం బాగాలేదని బాలిక తల్లిదండ్రులకు చెప్పిందని, అయితే తాము సోమవారం వస్తామని కూతురికి నచ్చజెప్పామని తెలిపారు. అయినా సోమవారం ఉదయం హాస్టల్ వార్డెన్లు తల్లిదండ్రులకు తెలిపారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎస్పీ

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్పీ డాక్టర్ వినీత్ %ఖ్రా% గారు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను మర్యాద



పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ కు సమన్వయంతో పని చేయాలని సూచించారు. శాఖ పరమైన వివిధ అంశాల పై వారు చర్చించారు.

## కరెంటు పోలును డి కొట్టిన కారు





**మద్దూరు సూర్య న్యూస్ :** కొత్తపల్లి నుంచి గుండుమల్ రోడ్డు మార్గంలో వెళ్లే ఓ కారు ప్రమాదావశత్తు కరెంటు పోలును సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో ఢీకొట్టింది ఆ సమయంలో అదృష్టవషత్తు కారులో ఉన్న వారికి ఏమీ కాలేదు కరెంటు పోల్ విరగడంతో కొద్దిసేపు విద్యుత్ కి అంతరాయం కలిగింది విద్యుత్ అధికారులకు అక్కడకి చేరుకొని విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని ఏఈ బాలరాజ్ తెలిపారు.

## ఘనంగా జనసేన పార్టీ డా!!బలగం సబిత గౌడ్ జన్మదిన వేడుకలు

**మక్తల్ సూర్య న్యూస్ :** మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ సతీమణి మక్తల్ జనసేన పార్టీ మొదటి వీర మహిళ డాక్టర్ బలగం సబితా గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మణికంఠ హాస్పిటల్



సిబ్బంది జనసేన పార్టీ నాయకుల సహకారంతో పట్టణ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది లక్ష్మి భాగ్య, రాధిక, లలిత, కృపా సాగర్, జనసేన పార్టీ నాయకులు రామన్ గౌడ్, భీమేష్,పరశురాం, భాస్కర్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
14 అక్టోబరు 2025

## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించిన రత్న యూత్ గణేష్ కమిటీ సభ్యులు



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణం కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో ఇటీవల నూతనంగా ప్రారంభమైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కాలనీవాసులు, రత్న యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి సౌజన్యంతో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కొరతను దృష్టిలో ఉంచుకొని, రత్న యూత్ సభ్యులు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నోటు పుస్తకాలు, చాట్లు, వాటర్ క్యాన్, గ్లాసులు, కుర్చీలు, ఆట వస్తువులు రాతాంశాలకు సంబంధించిన వివిధ విద్యా కిట్లు విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి అనిల్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... రత్న యూత్ కమిటీ చూపిన దాతృత్వం ఎంతో అభినందనీయమని, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.కాలనీవాసులు పాఠశాల అభివృద్ధిలో చూపిన చొరవను ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు నందిత కాలనీ పెద్దలు కోరి మారెప్ప, పెద్దన్న, ఆటో నారాయణ, ఆర్ కే అశోక్ కుమార్,వెంకటేష్, శాంతప్ప, డేవిడ్ మహారాజ్,మారుతి, లక్కీ, ప్రశాంత్, జగదీష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిపై కొడుకు దాడి కేసు నమోదు

### ఎస్సై ఏ వెంకటేశ్వర్ గౌడ్

**లింగాల, సూర్య న్యూస్:** తండ్రిపై కొడుకు చేసిన దాడిలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పద్మన్న పల్లి గ్రామానికి చెందిన అంగోత్ విజయ్ (30) అనే వ్యక్తి గత సంవత్సరం కాలం నుంచి ఏం పని చేయకుండా ఊరిలో ఆవారాగా తిరుగుతూ తన ఖర్చులకు డబ్బులు ఇవ్వమని తల్లిదండ్రులతో గొడవ పడేవాడు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం ఏడు గంటల సమయంలో డబ్బుల కోసం తండ్రి అంగోతు థౌర్యా తో గొడవపడ్డాడు. ఈ క్రమంలో కొడుకు విజయ్ దాడి చేయగా తండ్రి థౌర్యా తలకు రక్త గాయమైనది. బాధితుడు అంగోతు తౌర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగహన అవసరమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ప్రజా జీవితంలో అకస్మాత్తుగా కొందరికి కార్డియాక్ అరెస్ట్ జరిగి వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణా పాయ స్థితి నుంచి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 30 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇలా 6 సార్లు ఇవ్వడం (30:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు జిల్లాలోనూ ఈనెల 13 నుంచి 17 వరకు వారం రోజులపాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ విధానంపై గ్రామాల నుంచి పట్టణాల దాకా అందరిలోనూ అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్ లు డా మను ప్రియ,డా.శివ కాంత్ లు ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పద్మజ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.శశికాంత్, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి-ఎంపీడీఓ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.కాగా సోమవారం ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు రావడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ శాఖల ప్రభుత్వాధికారులు హాజరయ్యారు.

## గద్వాలను పార్లమెంటు, ఐజను అసెంబ్లీ నియోజకవర్గలుగా ఏర్పాటు చేయాలి

### - మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ కు వినతి పత్రం సమర్పించిన ఐజ అఖిలపక్ష కమిటీ



**ఐజ సూర్య న్యూస్ :** సోమవారం గద్వాల పట్టణంలోని డీకే అరుణ నివాసములో అఖిలపక్ష కమిటీ కలిసి రానున్న 2026 లో జరగనున్న డి లిమిటేషన్ ద్వారా గతంలో గద్వాల పార్లమెంటు నియోజకవర్గంగా ఉండేదని రాజకీయ కారణాలతో గద్వాల ను మార్చి నాగర్ కర్నూల్ పార్లమెంటుగా ఏర్పాటు చేయడం జరిగిందని, సువిశాలమైన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అచ్చంపేట నుండి ఐజ వరకు 200 కిలోమీటర్లు విస్తరించి ఉందని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మరొక పార్లమెంటు నియోజకవర్గం గా ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఆ సందర్భంగా గద్వాలను మరొక పార్లమెంటు గా ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని అది ప్రజలకు అనుకూలంగా ఉంటుందని దీంతో గద్వాల జిల్లా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పార్లమెంటు సభ్యురాలుగా డీలిమిటేషన్లో భాగస్వామ్యం తీసుకొని చొరవతో పలుకుబడితో గద్వాలను పార్లమెంటుగా రూపొందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ ఐజా అసెంబ్లీ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి తప్పకుండా ఐజను అసెంబ్లీగా రూపొందించడానికి కృషి చేస్తానని ఈ విషయంలో సఫలమయ్యే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయని ఆమె భరోసా ఇచ్చారు. గతంలోనే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచామని తప్పక మీ కోరిక నెరవేరుతుందని చెప్పారు. పార్లమెంటు నియోజకవర్గం ఏర్పాటులో ఏ ప్రాతిపదికన తీసుకున్న నాగర్కర్నూల్ పార్లమెంటు చాలా విశాలంగా ఉందని పార్లమెంట్ సభ్యులు అచ్చంపేట నుండి ఐజ వరకు తిరగడము కష్టమవుతుందని పార్లమెంట్ సభ్యులు ప్రజలను కలుసుకునే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఇంత విస్తీర్ణంలో ప్రజల బాగోగులు చూడడం వారి కోసం పనిచేయడం కష్టమవుతుందని వైశాల్యపరంగా చూస్తే గద్వాలను పార్లమెంటు నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని హైదరాబాదులోని కొన్ని నియోజకవర్గాల్లో జనాభా ఎక్కువ ఉన్న జనసాంద్రత కూడా ఎక్కువగా ఉంటుందని తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ జనాభా ఉంటుంది, కాబట్టి సువిశాలమైన నాగర్ కర్నూలు పార్లమెంటు మహబూబ్నగర్ పార్లమెంటు నుండి కొన్ని నియోజకవర్గాలను కలిపి గద్వాలను ఏర్పాటు చేసే అవకాశం ఉందని దీనికోసం ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలోంచి తప్పక కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షులు మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు ఐజ అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు సాకలి ఆంజనేయులు గౌరవాధ్యక్షులు జగపతి రెడ్డి బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అఖిలపక్ష కమిటీ నాయకులు రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎండి తహేర్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, రంగు అశోక్, మహేష్ బాబు, కిరణ్,తెలుగు శ్రీనివాసులు, రాఘవేంద్ర రెడ్డి శరణప్ప పులికల్లు రామాంజనేయులు నేష బసవరాజు తోక నాగన్న పాల్గొన్నారు.

## 17వ తేదీన తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు)జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**ఐజ సూర్య న్యూస్ :** రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. 2019 మోటారు వాహనాల చట్ట సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి. ఆటోల అడ్డాలకు స్థలాలు కేటాయించాలి. ఆటో కార్మికులపై వేధింపులు ఆపాలి. ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు 12000/- రూపాయలు జీవన భృతి ఇవ్వాలి. ఈనెల 17వ తేదీన అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటస్వామి డ్రైవర్లకు పిలుపునిచ్చారు. సోమవారం అయిజ మార్కెట్ యార్డ్ లో జరిగిన ఆటో డ్రైవర్ల యూనియన్ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి వివి. నరసింహ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ట్రాన్స్ పోర్ట్ రంగంలో పనిచేస్తున్న వివిధ రకాల వాహనాల డ్రైవర్ల అందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి దానిద్వారా ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్ తదితర పథకాలు అమలు చేయాలని కోరారు. ఆటో డ్రైవర్ల పై ఆర్టిఏ అధికారుల వేధింపులు, పోలీసుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. 17వ తేదీన అలంపూర్ చౌరస్తా దగ్గర గల వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే మహాసభలకు జిల్లాలోని అన్ని రకాల వాహనాల డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మురళి, మల్దకల్, రవి, బీసన్న, శివ, కర్రెప్ప, నాగరాజు, చిన్న, కట్టెల శ్రీను, శేఖర్, దావీదు, ఆనందం, సులోమన్ పాల్గొన్నారు.

## ప్రధానికి రైతుల కృతజ్ఞతలు

### - సంఘంగా ఏర్పడి లబ్ది పొందుదాం. - ఉత్తమ రైతుకు ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పిఎం దన ధాన్య కృషి యోజన పథకం ప్రారంభించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నారాయణపేట మండలం జానాపూర్ రైతు వేదికలో రైతులు ప్రధాని నరేంద్రమోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. జాజపురం రైతు వేదికలో వ్యవసాయ రైతులందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వము పీఎం ధనధాన్య కృషి యోజన పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా ఆపథకం ద్వారా లబ్ది పొందేందుకు అందరు రైతులు ఒకఎఫ్‌పిఓ ప్రారంభించాలని జాజ పురం పరిసర గ్రామాల రైతులందరూ నిర్ణయించారు. ప్రయోజనం పొందాలంటే వ్యవసాయ అనుబంధంగా ప్రభుత్వం చేపట్టిన కేంద్ర పథకం పీఎం ధన ధాన్య కృషి యోజన పథకం కింద ఒక సహకార సంఘం గా ఏర్పడి మన వ్యవసాయ అభివృద్ధి కొరకు వ్యవసాయ భూములు సాగు కొరకు వ్యవసాయంలో కొత్త కొత్త వంగడాలు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించడానికి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పడానికి వ్యవసాయంలో పనిముట్లు యంత్ర పరికరాలు ప్రభుత్వ రాయితీ ద్వారా పొందు పొందటానికి అవకాశం ఉంటుందని అన్నారు. అందులో భాగంగా వెనకబ డిన నారాయణ పేట జిల్లాను దేశంలో ఈ పథకానికి అర్హులుగా ఎన్నుకోవడం జరిగినదనీపేర్కొన్నారు.ఈఅవకాశం సద్వినియోగం చేసుకోవడానికి చాలా అనుకూలంగా ఉన్నది అని తెలియపరుస్తూ సమావేశంలో లక్ష్మీకాంత్ మాట్లాడుతూ సభ్యులుగా సంఘంలో చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ 2000 రూపా యల ద్వారా సభ్యత్వం పొందాలి ప్రతినెల వంద రూపాయలు తో సంఘం నడుపుకోవటానికి పొదుపు చేయాలనీ సూచించారు. ఉత్తమ రైతుకు ఘన సన్మానం పి ఎం ద ధాన్య కృషి యోజన పథకం ప్రారంభోత్సవానికి వెళ్లి వచ్చిన మక్తల్ నియోజక వర్గం గొల్లపల్లి గ్రామ రైతు కురుమయ్య రైతులు ఘనంగా సన్మానించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న సందర్భంగా ఆయనకు వ్యవ సాయ శాఖ నుండి ఢిల్లీలో జరిగే పీఎం ధనధాన్య కృషి యోజన పథకానికి ఆహ్వానం అందిన సందర్భంగా ప్రభుత్వం విమానంలో పంపించిందని కార్యక్రమంలో మక్తల్ ఊట్కూర్ నారాయణపేట దామరగిద్ద మండలాల రైతులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలకు మోసపోయిన వ్యక్తి : జ్యోతిష్యం చెప్పబడును అని అని వ్యక్తి నుంచి 5,66,000 దోపిడి



**మదనాపురం సూర్య:** మదనాపూర్ మండలంలో ఒక గ్రామానికి చెందిన వ్యక్తి సోషల్ మీడియా లో జ్యోతిష్యం చెప్పబడును అనే సందేశం ను చూసి సందేశంలో ఉన్న ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తమ ఇంట్లో ఆరోగ్య మరియు ఆర్థిక మరియు కుటుంబ సమస్యలు ఉన్నాయి అని చెప్పగా సోషల్ మీడియాలో జ్యోతిష్యం చెపుతాను అని సందేశం పెట్టిన వ్యక్తి ఊర గోపి తండ్రి పేరు తండ్రి పేరు బ్రహ్మం వయసు 32 సంవత్సరాలు నివాసం బెల్లంకొండ గ్రామం పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అను అతను తన స్నేహితులైన 1.సిరిగిరి బాబు తండ్రి పేరు రామారావు వయసు 40 సంవత్సరాలు నివాసం నాగులవంచ చింతకాని మండలం ఖమ్మం జిల్లా, 2. అల్లం గోపి తండ్రి పేరు ముత్తయ్య వయసు 25 సంవత్సరాలు, నివాసం వరంగల్, 3. పస్తం రాజు తండ్రి పేరు సమ్మయ్య వయసు 30 సంవత్సరాలు నివాసం ఖమ్మం జిల్లా ప్రస్తుతం అందరూ ఉప్పల్ హైదరాబాద్ నందు నివాసము ఉండును. అందరూ కలిసి మదనాపూర్ మండలానికి వచ్చి అట్టి ఫోన్ చేసిన వ్యక్తిని కలిసి ఇంట్లో పరిశీలించి ఇంట్లో దుష్టశక్తులు ఉన్నాయి అష్టదిగ్బంధన పూజ చేయాలి, పూజ చేస్తే దుష్టశక్తులు తొలగిపోయి అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయి అని చెప్పి, నమ్మించి అట్టి వ్యక్తి నుండి విడతల వారీగా 5 లక్షల 66వేల రూపాయలు తీసుకున్నార. వాళ్లు అష్టదిగ్బంధనం పూజ చేసినట్లు నటించినారు అని అట్టి వ్యక్తి తెలుసుకొని మోసపోయినానని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని అట్టి మోసం చేసిన వ్యక్తులను ఈరోజు పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ మీద జైలుకు తరలించనైనది. మదనాపురం ఎస్ఐ గారు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మరియు సోషల్ మీడియాలో పరిచయమైన వ్యక్తులు ఇంట్లో పూజలు చేస్తే అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయనీ చెప్పితే నమ్మవద్దు, మరియు మోసపోవద్దు అని ప్రజలకు తెలియజేయడమైనది. ఎవరైనా వ్యక్తులు గ్రామాలలో ఇంట్లో పూజలు చేస్తామని వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు తెలియజేయడమైనది.

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించండి. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్ రంజిత్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదు లు, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 34 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి -జిల్లా ఎస్పీ డాక్టర్ జి.వినీత్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసు అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలో వివిధ మండలాల నుండి 04 ఫిర్యాదులు రాగా వాటిని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించి పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్వయంగా ఫోన్లో మాట్లాడి తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ప్రతి ఒక్కరూ చట్టపరమైన మార్గాల్లోనే తమ సమస్యలు తెలియజేయాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. ప్రస్తుతం టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ప్రజలు వాటిపై జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు కోరారు.

## ప్రజావాణికి 21 ఫిర్యాదులు -జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రజావాణి హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, కలెక్టరేట్ ఏవో జయసుధ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే లో 11 పిర్యాదులు స్వీకరించిన ఎస్పీ జానకి

**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో డి. జానకి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది పిర్యాదుదారుల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు. సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, బాధితులకు చట్టపరమైన సహాయంతో పాటు, సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి: - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కారం చేయాలని ఆదేశించారు.సమావేశంలో జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు,ఆర్.డి. ఓ నవీన్,మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం

### -నేరాల నియంత్రణపై దృష్టి సారించి ,పెట్రోలింగ్ పెంచాలి
### -అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
### జిల్లా ఎస్పీ డాక్టర్ జి.వినీత్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు స్టేషన్ల వారిగా పోలీస్ స్టేషన్లలో గత 5 సం.ల నుండి జరిగిన పెద్ద నేరాలు, దొంగతనాలు, కమ్యునల్ ఇన్సిడెంట్స్ తదితర విషయాలు చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ ఐ నరసింహ, సిఐ లు శివశంకర్, రామ్ లాల్, సైదులు, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాముడు , పి.రాజు, విజయ్ కుమార్, బాలరాజు, రాము, సురేష్, నవీద్, అశోక్ బాబు, సునీత, రమేష్, గాయత్రి, మహేశ్వరి, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మనెమోని సలేశ్వరం భౌతిక దేహానికి బీజేపీ నాయకుల నివాళి



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన మనెమోని సలేశ్వరం మృతికి బీజేపీ నాయకులు సంతాపం తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు, కొల్లాపూర్ ఇన్‌చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు ఆదేశాల మేరకు జిల్లా బీజేపీ కార్యదర్శి తిరుమల్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ బొల్లె జగన్ పార్థివదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ మేకల శివ, మండల ప్రధాన కార్యదర్శి పిల్లి నాగరాజు, గ్రామ బూత్ అధ్యక్షుడు మనెమోని చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పుట్ట రాములు, కావలి శివుడు, కుసునూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను క్లియర్ చేయలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** భూ భారతి దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులు, నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, సాదా బైనామా, భారత్ మాల ఆక్విటెన్స్, నిషేధిత భూముల జాబితా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది వివరాలను ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్ నాయక్, ఆర్డీఓ తహసీల్దార్ వెంకటేష్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎస్ఎ సంపత్ కుమార్ చిత్రపటానికి పాళాభిషేకం చేసిన జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా మానవపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో సోమవారం హమ్మద్ బీ కి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల 4,00,000 రూపాయలు అకౌంట్ లో జమ కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు బిల్లు పడడం జరిగినది. డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లోకేష్ , మోహన్ , వినయ , మురళి , తాహెబ్ , సిరాజ్ , జహంగీర్ , ప్రసాద్ , రమేష్ , జోహార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుండే సమాజసేవ అలవర్చుకోవాలి-ఉపాధి కల్పనాధికారి డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్




**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో పీజీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ 1వ యూనిట్-మరియు యూనిట్ 8ఆధ్వర్యంలో జరుగుతున్న ఏడు రోజుల స్పెషల్ క్యాంపు సోమవారంతో ఆరవ రోజుకు చేరుకున్నదని డా అర్జున్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వాలంటీర్ని ఉద్దేశించి ఉపాధి కల్పనాధికారి డాక్టర్ ఎస్సై అర్జున్ కుమార్ మాట్లాడుతూ ,మానవసేవే మాధవసేవాని, కాన్వకేషన్ కు ముందు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ వివిధ కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని, పరిసరాల పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, వివిధ సామాజిక కార్యక్రమాలు చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొంది మానసిక ప్రశాంతతను ఇస్తుందని అన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఎస్ రవికుమార్, డా జ్ఞానేశ్వర్, వాలంటీర్స్ అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## గీతన్న బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలి

### కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** కల్లుగీత వృత్తి చేస్తూ సహజ మరణం పొందిన గీత కార్మికుడి కుటుంబానికి ?5 లక్షల ఆర్థిక సహాయం అందించే గీతన్న బీమా పథకాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ం చేతివృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని, గౌడ గీత కార్మికులు గత్యంతరం లేక తమ కుటుంబాల పోషణ కోసం ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా గీతన్నల తలరాతలు మాత్రం మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికుల సంక్షేమం, వృత్తి ఆధునికీకరణ పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల గౌడ గీత కార్మిక కుటుంబాలు దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో గౌడ కులస్తులు అమరుల స్ఫూర్తితో చైతన్యమై, ప్రభుత్వాలను మేల్కొలిపేలా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. గీతన్న బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలి. ప్రతి గీత కార్మిక సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించి నీటి వసతి కల్పించాలి. గీత కార్మికులకు నెలకు ?4,000 పెన్షన్ మంజూరు చేయాలి. ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ అందించాలి. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రవి గౌడ్, వెంకప్ప గౌడ్, సురేందర్ గౌడ్, పూజారి నారాయణ గౌడ్, నరసింహ గౌడ్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆన్లైన్ వ్యాస రచన పోటీలు



**పాలమూరు సూర్య న్యూస్:** పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని ఎస్పీ డీ. జానకి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా అక్టోబర్ 21న నిర్వహించే "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. 6వ తరగతి నుండి పీజీ చదువుతున్న విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు." డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర" డ్రగ్స్ నుండి విద్యార్థులు ఎలా దూరంగా ఉండగలరు అంశంపై తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లోను వ్యాస రచన చేయొచ్చని తెలిపారు. ఈ నెల 28వ తేదీ లోపు సమర్పించాల్సి ఉంటుందని, ఎంపికైన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభను ప్రదర్శించాలని ప్రకటన లో పేర్కొన్నారు. కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి %ష్ట్రజూం://టశీతీఎం.స్త్రశీవ/ఝఔౌస2ఎష్ట్రచీతీవీజూవ3హా %పేరు, విద్యార్హత ఇతర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దాని ఫోటో లేదా పీడీఎఫ్ రూపంలో (500 పదాలు మించకూడదు) అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయాలని ప్రకటనలో తెలిపారు.

# సర్పంచి పదవి కోసం తమ్ముడిని చంపారు

**- ఎమ్మెల్యే పదవి కోసం నన్ను చంపుతారేమో..!**
**- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంచలన కామెంట్**





**జడ్చర్ల రూరల్, సూర్య న్యూస్:** గతంలో జిల్లాకు చెందిన ఒక నాయకుడు కేవలం ఓ గ్రామ సర్పంచి పదవి కోసం తన తమ్ముడిని హతమార్చాడు. ఇప్పుడు ఎమ్మెల్యే పదవి కోసం నన్ను కూడా చంపుతారేమోనన్న ఆందోళన నన్ను వెంటాడుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సంచలన కామెంట్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో రూ 14 కోట్లతో మంజూరైన అండర్ డ్రైన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రాజకీయాలు ఇటీవలి కాలంగా ఆసక్తికరంగా మారాయి అన్నారు. సర్పంచ్ పదవి కోసం తమ్ముడిని చంపిన ఓ నాయకుడు తాజాగా ఎమ్మెల్యే పదవి కోసం కాంగ్రెస్లో చేరుతున్నారని ప్రచారం జరుగుతుందన్నారు. దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమం తనకు రెండు కళ్ళు లాంటివని స్పష్టం చేశారు. గడచిన రెండేళ్ల కాలంగా జడ్చర్ల నియోజకవర్గానికి అనేక అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ప్రధానంగా రోడ్ల నిర్మాణాలకు విద్య సంస్థల విస్తరణకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే జడ్చర్ల మరిన్ని కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందన్నారు. రూ 70 కోట్లు మంజూరు చేయించి జడ్చర్ల మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రియాల్టర్లు పట్టణంలో చేపట్టిన వెంచర్లలో నిబంధనలు విస్మరించి అక్రమంగా డబ్బులు సంపాదించారని విమర్శించారు. తనకు అభివృద్ధి సంక్షేమం ముఖ్యమని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. పేదలకు సన్న బియ్యం రైతులకు రుణమాఫీ ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది అన్నారు. అదేవిధంగా రైతు భరోసా అందజేయడం జరిగిందని తెలిపారు. కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై బురదజల్లే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. పార్టీలు మారి పార్టీల కండువాలు భుజాన వేసుకొని డబ్బులు వసూలు చేయడం ఆ నాయకులకే చెల్లుబాటని ఘాటుగా విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు ఎజెండాగా పెట్టుకొని ముందుకు సాగాలన్న సంకల్పం తనదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, మాజీ ఎంపీపీ , జడ్చర్ల మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, కాట్రపల్లి లక్ష్మయ్య, భాస్కర్ రెడ్డి, మీనాజుద్దీన్, కౌన్సిలర్లు రహీం, స్వాతి, కుమ్మరి రాజు తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలి
### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణ పేటను బాల్య వివాహాలులేని జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బాల్య వివాహ ముక్త భారత్ లో యాక్సెస్ టూ జస్టిస్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్యంతో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార బోర్డులను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్ పాల్గొన్నారు. అనంతరం విజన్ ఎన్ జీ వో సమన్వయ కర్త రవి కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో 450 జిల్లాలో పనిచేస్తున్న 250 కీ పైగా ఎన్‌జిఓలు, ప్రభుత్వంతో పాటు ఇతరుల మద్దతు తో గత రెండేళ్లుగా దాదాపు 4 లక్షలు బాల్య వివాహాలు నిరోధించడంలో సహాయపడిందన్నారు. అలాగే గ్రామాలలో, పట్టణాలలో బాల్య వివాహాలు నిర్వహించ వద్దని, పూజారులకు, ఫాస్టర్ మరియు ఇమామ్ లకు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నారాయణపేట జిల్లా బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో తమ సంస్థపని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అసోసియేట్ నరేష్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ రమేష్, స్వప్న పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ ఏర్పాటు

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మహబూబ్ నగర నగర పాలక సంస్థ పరిధిలోని పైప్ లైన్ లీకేజీ,త్రాగునీటి సరఫర,పబ్లిక్ బోర్ రిపేర్ మరియు వీధి దీపాలు వంట సమస్యలకు టోల్ ఫ్రీ నంబర్ 7093911352 కు ఉదయం 9 నుండి సాయంత్రం 6 వరకు సంప్రదించాలని మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కమీషనర్ సోమవారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## బీటీ రోడ్డుకు భూమిపూజ, ఎల్ఓసి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే





**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మండల పరిధిలోనీ ఎన్ హెచ్ 44హైవే ముమ్మాల్లపల్లి గ్రామం నుంచి పుల్లారెడ్డి కుంట వరకు గల బీటీ రోడ్డును 97లక్షల పై చిలుకు శాంక్షన్ చేయించి, భూమి పూజ చేసినా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూఈ బీటీ రోడ్డును రూ. 97 లక్షలతో బీటీ రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మారుమూల గ్రామాలు రోడ్లు అభివృద్ధి చెందుతాయని. పనులను నాణ్యతగా చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నాంచరమ్మ పేటలో 18తారీఖున జరిగే ఉర్సే షరీఫ్ వాహీద్, రమేష్ నాయక్ ఆద్వర్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా పోస్టర్‌ను విడుదల చేశారు. తదనంతరం రానిపేట గ్రామానికి చెందినా సయ్యద్ అబ్దుల్ వైద్య ఖర్చుల నిమిత్తం 1,50,000/- ఎల్వోసిని అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్‌ను పకడ్బందీగా అమలు చేయాలి అఖిలపక్షాల డిమాండ్



**నాగర్‌కర్నూల్ జిల్లా, సూర్యన్యూస్:** బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో అఖిల పక్షాల రౌండ్ టేబుల్ సమావేశం బిఎస్పీ మాజీ రాష్ట్ర ఈసీ మెంబెర్ పృథ్వీరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధినీ చాటుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశమంతా రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రములో బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ ప్రక్రియలో ఎలాంటి అడ్డంకులు రాకుండా చూస్తూ బీసీలపై ఉన్నది కపట ప్రేమ కాదని దేశానికి చాటి చెప్పాలని అన్నారు. రాహుల్ గాంధీ మొహబ్బాత్ కా దునియాలో బీసీల స్థానం ఏమిటో అనీ ప్రశ్నించ్చారు. రాష్ట్రములోనీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కెసిఆర్ బీసీ రిజర్వేషన్స్ పై నోరు ఎందుకు మెదపడం లేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్స్ ను 9వ షెడ్యూల్ లో చేర్చాలని బీసీ మేధావులు మొత్తుకున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. 42 శాతం రిజర్వేషన్స్ పై రెండు బిల్లులు గవర్నర్ దగ్గర, మరో రెండు బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉండగా ప్రభుత్వం మొండిగా ఎలక్షన్స్ కి ఎందుకు వెళ్లిందని గర్జించారు. బీజేపీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ అరవింద్ కుమార్ లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉన్న బీసీ బిల్లులను క్లియర్ చేయించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రెడ్డి జాగృతి సంఘం నేతలను పిలిపించుకుని మాట్లాడి, కోర్ట్ లలో పిటిషన్ లను విత్ డ్రా చేయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇచ్చి స్థానిక ఎన్నికలను జరిపించాలని కోరారు. లేని యెడల బీసీలకు సబ్బండ సమాజం అంతా మద్దత్తు ఇచ్చి తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీలకు రిజర్వేషన్స్ వచ్చే వరకూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చే వరకూ పోరాడుతామని హెచ్చరించారు. బీసీలు తమ సొంత పార్టీల ద్వారా లేదా బీసీలను రాజ్యాధికారం వైపు తీసుకుని వెళ్లే పార్టీల ద్వారా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులతో పాటు సీఎం పీఎం లు అయినప్పుడే బహుజనులకు రాజ్యాధికారం సొంతం అవుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్స్ విషయంలో బీసీలు పార్టీలకు అతీతంగా ఏకం అయి సమాజం మద్దత్తు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అశోక్, రాజు, బిఎస్పీ పార్టీ నాయకులు బాలనాగులు, శ్రీను, %దీూఖీ% విద్యార్థి సంఘం నాయకులు రామకృష్ణ, రాంచందర్ లు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం పోలిశెట్టిపల్లి గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మిస్తున్నట్టువంటి గ్రామ పంచాయతీ భవనానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్, తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాస్ మైలారం, గ్రామ పెద్దలు జయప్రకాశ్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పరమేష్, గంట్ల సునీల్, అంజి, రెన్నయ్య, రాజేందర్,మల్లేష్, మురళీధర్ రెడ్డి, అడవయ్య, బుచ్చయ్య,, సైదులు, పంచాయతీ కార్యదర్శి ఫజల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు 8008622757